
లింగాలఘనపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కాంగ్రెస్ మోసాలకు గుణపాఠం తప్పదు

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

లింగాలఘనపురం, జనవరి 22 : కుట్రలు, కుతంత్రాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు చీదరించుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రైతు సమస్యల పరిష్కారం కోసం బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ అధ్యర్యంలో ధర్నా నిర్వహించారు. రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. తన కూతురుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయి నియోజకవర్గ ప్రజలకు తీరని ద్రోహం చేశారన్నారు. నీతులు చెప్పే సీఎం రేవంత్‌రెడ్డి అవకాశవాది కడియంను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కన్నింగ్ కడియంతో రేవంత్‌రెడ్డి జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. రైతుల పక్షాన నిలిచి బీఆర్ఎస్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సేవెల్లి సంపత్, చౌదరపెల్లి శేఖర్, బస్వగాని శ్రీనివాస్‌గౌడ్,గండి యాదగిరి, ఏదునూరి వీరన్న, ఉడుగుల భాగ్యలక్ష్మి, కడ్డూరి సోంరెడ్డి, కాసర్ల సుధీర్‌కుమార్, కేమిడి యాదగిరి, గూటం రవి, కేమిడి కవితావెంకటేశ్, వేముల శ్రీనివాస్, గాదెపాక విష్ణు, గట్టగల్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం

జనగామ, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికాల్ రిహాబిలిటేషన్ స్కీం)లో రుణాలు అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని దివ్యాంగులకు జీవనోపాధి కల్పించేందుకు బ్యాంకుతో సంబంధం లేకుండా 100 శాతం రాయితీపై రూ.50 వేల చొప్పున 13 యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. tgobmms.cgg.gov.in వెబ్ సైట్‌లో వచ్చే నెల 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జనవరి 22: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యశస్వినీరెడ్డి డ్రగ్స్ యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు. విద్యార్థులు, యువత కలిసి డ్రగ్స్‌ను నిర్మూలించి క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నార్కోటిక్ పోలీస్‌స్టేషన్ డీఎస్పీ సైదులు, సీఐలు గట్ల మహేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎస్సైలు దూలం పవన్‌కుమార్, పద్మ, చింత రాజు, సృజన్‌కుమార్, మేకల లింగారెడ్డి, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు హనుమండ్ల తిరుపతిరెడ్డి, నల్ల అండాలు, లావ్యుడ్యా మంజుల, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేశ్‌నాయక్, మాదాస్ హరీశ్ పాల్గొన్నారు.

పైసలిచ్చిన వారికే సంక్షేమ పథకాలిస్తున్నరు..

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 22 : పైసలిచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, నిరుపేదలను సర్కారు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో స్థానికులు విలేకరులతో మాట్లాడారు. జీపీలోని కొందరు సిబ్బంది ఒక్కొక్కరి వద్ద రూ.2 నుంచి రూ.3 వేలు తీసుకుని ఇండ్లు మంజూరు చేయించారని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారికి, వివాహం కాని వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మాతంగి కుమార్, మారపాక శేఖర్, కిశోర్, చింత సురేశ్, ప్రసాద్, అశోక్, జింత అంజి, ఎన్ పద్మ పాల్గొన్నారు.


నీతారాంపురంలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామసులు

తిమ్మంపేటలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

సూర్యబండతండాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కోడూరులో పోలీసు పహారాలో కొనసాగుతున్న గ్రామసభ

జాబితాల్లో అవకతవకలపై ప్రజాగ్రహం

- లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యంపై నిరసన
- పలు గ్రామాల్లో కాంగ్రెస్ నేతలిచ్చిన లిస్టును అధికారులు చదివారని ప్రజల మండిపాటు
- పోలీస్ పహారాలో రెండోరోజు 'ప్రజాపాలన'

పాలకుర్తి/కొడకండ్ల/జఫర్‌గఢ్/స్టేషన్‌ఘన్‌పూర్/నర్మెట/బచ్చన్నపేట/లింగాలఘనపురం/రఘునాథపల్లి/ జనగామ రూరల్, జనవరి 22: సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై ప్రజలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన లిస్టును జాబితాగా రూపొందిస్తున్నారని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిలదీతలు.. నిరసనలతో అధికారులు సమాధానం చెప్పలేక అధికారులు ఉడాయించిన ఉదంతాలు జిల్లాలో రెండోరోజు బుధవారం జరిగిన గ్రామ సభల్లో వెలుగు చూసింది. పాలకుర్తి మండలం దర్దేపల్లి, సిరిసన్నగూడెం, గూడూరు, బమ్మెర, ఈరవెన్ను, మంచుప్పుల, తిరుమలగిరి, మల్లంపల్లి, విస్నూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. దర్దేపల్లి, విస్నూరులో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు ఒకే కుటుంబంలో మూడు, నాలుగు ఇళ్లు రావడంతో ప్రజలు మండిపడ్డారు. మల్లంపల్లిలో దివ్యాంగుడినైన తనకు ఇల్లు రాలేదని దిండిగాల్ల వెంకన్న అనే యువకుడు అధికారులను నిలదీశాడు. బమ్మెరలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ దార శారద శంకరయ్య, జోగు గోపీ, జంపాల రాజు అధికారుల తీరుపై మండిపడ్డారు. విస్నూరులో వెన్నమనేని రమేశ్‌రావు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రీసర్వే చేసి సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలుపగా, ఇంకెన్ని సార్లు దరఖాస్తు చేయాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమానాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు జయశ్రీ, కిశోర్, యుగేందర్, మాధవ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు

కొడకండ్ల మండలం మొండ్రాయిలో అధికారులపై ప్రజలు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారని, సామాన్య ప్రజలను విస్మరించారని నిప్పులు చెరిగారు. లబ్ధిదారుల జాబితాను కాంగ్రెస్ నేతల తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామాలని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయరు.. రైతుభరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని తెలిపారు. రంగాపురం, నర్సింగాపురం, కడగుట్ట తండ, పాఖాల, మైదం చెరువు తండ, రామేశ్వరంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఆందోళన నిర్వహించారు. రామన్నగూడెంలో జరిగిన గ్రామసభకు స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి హాజరయ్యారు.

శ్రీమంతులు, ఉద్యోగులకు సంక్షేమ పథకాలా..?

అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులను అనర్హులకే ఇస్తూ పేదలను విస్మరిస్తున్నారని జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేట, రఘునాథపల్లి, సూరారం, తిమ్మాపూర్‌లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీమంతులకు, ఉద్యోగులకు ఇండ్లు మంజూరు చేశారని అధికారులను నిలదీశారు. లబ్ధిదారుల జాబితాను అధికారులు చదువుతున్న సమయంలో పేర్లు రాని పేదలు ఆందోళన చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసు పహారా మధ్య గ్రామసభలు నిర్వహించారు. తిమ్మంపేటలో దళితుడనైన తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని మారపాక రవి తెలిపారు. తన ఇల్లు కూలి పోయే దశలో ఉందని ఆవేదన చెందాడు. 20 ఏళ్లుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని వెంకన్న వాపోయాడు. దీనిపై మండల ప్రత్యేకాధికారి రాధా కిషన్, ఎంపీడీవో సుమన్ స్పందిస్తూ సంక్షేమ పథకాల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. తహసీల్దార్ శంకరయ్య, ఏవో కర్ణాకర్‌రెడ్డి, ఆర్ఐ అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జనగామ మండలం సిద్దెంకి, స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో అవకతవకలపై అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

మొండ్రాయిలో అధికారులపై మండిపడుతున్న ప్రజలు

తిమ్మంపేటలో దళితుడనైన తనకు తనకు ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రవి

అసలైన పేదలకు అన్యాయం

సంక్షేమ పథకాల జాబితాల అసలైన పేదలకు అన్యాయం జరిగింద నర్మెట మండలంలో జరిగిన గ్రామసభల్లో ప్రజలు మండిపడ్డారు. అమ్మాపురంలో తహసీల్దార్ కేవీ రామజాచారి సమక్షంలో అధికారులు జాబితాను చదువుతుండగా స్థానికులు నిరసన తెలిపారు. అనర్హుల పేర్లు జాబితాలో ఎలా వచ్చాయని నిలదీశారు. సూర్యబండతండాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ భూమి ఉన్న వారి పేర్లు జాబితాలో ఉన్నాయని ఆరోపించారు. ఆగపేట, మల్కపేట, హన్మంతాపూర్, మాన్‌సింగ్‌తండా, లోక్యతండాలో ఇదే పరిస్థితి నెలకొంది. అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ వారికే జాబితాలో పేర్లు

–ధరంసోతు కొమురెల్లి, సూర్యబండతండా

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పేర్లు మాత్రమే ప్రజాపాలన గ్రామసభలో వచ్చాయి. అర్హులందరూ ఇంతకుముందే దరఖాస్తు చేసుకున్నా రాలేదు. మళ్లీ ఎందుకు దరఖాస్తులు ఇవ్వాలో అర్థం కావడం లేదు. వ్యవసాయభూములున్నవారి పేర్లు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వచ్చాయి. గుంట భూమిలేని పేదలకు లబ్ధి చేకూరలేదు.

విచారణ చేపట్టకుండా జాబితా ఎందుకు..?

స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన గ్రామసభలో సంక్షేమ పథకాలపై స్థానికులు మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకుండా అనర్హులకు ఎలా లబ్ధి చేకూరుస్తారని అధికారులను ప్రజలు నిలదీశారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఆత్మీయ భరోసా, జీ ప్లస్ టు ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తూతూమంత్రంగా గ్రామ సభలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు.

గ్రామసభలో కంటతడి పెట్టిన మహిళ

బచ్చన్నపేట మండలంలో నిర్వహించిన గ్రామసభలు రసాభాసాగా మారాయి. బచ్చన్నపేట, కట్కూర్, పడమటికేశ్వాపూర్, కేశిరెడ్డిపల్లి, పోచన్నపేట, లింగంపల్లి, కొన్నెలో పేదలు మండిపడ్డారు. ఇండ్లు ఉన్న వారికి మళ్లా ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. సొంత ఇల్లు లేకుండా అద్దె ఇంట్లో ఉంటున్నా తమ పేర్లు జాబితాలో లేకపోవడంతో వారు నిరసన తెలిపారు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసినా రాలేదన్నారు. మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, ఎంపీడీవో మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మళ్లీ దరఖాస్తు పెట్టాలని సూచించారు. కట్కూర్, పోచన్నపేటలో అధికారుల తీరుపై ప్రజలు మండిపడ్డారు. పైసలన్నీ జిరాక్స్‌లకే పోతున్నాయని అన్నారు. కేవలం మభ్య పెట్టేందుకే తప్ప ఏ ఒక్క పథకం తమకు రాదులే అని ఆసహనం వ్యక్తం చేశారు. ఆలింపూర్ గ్రామానికి చెందిన సిరిపాటి స్వరూప కొన్నాళ్లుగా బచ్చన్నపేటలో ఉంటుంది. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేయగా, జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో గ్రామసభ సాక్షిగా కంట తడి పెట్టింది. అర్హులకు ఇండ్లు ఇవ్వాలే తప్ప, బంగ్లాలున్న వారికి కాదన్నారు. తాను అద్దె ఇంట్లో ఉంటున్నా తన పేరు రాకపోవడంతో అధికారులపై మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు నూకల బాల్‌రెడ్డి, నల్లనాగుల వెంకటాచారి, నల్లగోని బాలకిషన్, బాలరాజు, ఎల్లయ్య, రమేశ్ భాస్కర్, హరీష్, శ్రీనివాస్, మల్లారెడ్డి, నరేందర్, వినోద్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, షబ్బీర్, పాల్గొన్నారు

రెండో రోజూ అదే తీరు..

లింగాలఘనపురం మండలం కళ్లెం, మాణిక్యపురం, మంథోనిగూడెం, గుమ్మడవెల్లి, కిష్టగూడెం, కొత్తపెల్లి, నేలపోగుల గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని కోరారు.

అర్హుల పేర్లు గల్లంతుపై ఆగ్రహం

రఘునాథపల్లి మండలంలోని కోమల్లలో జరిగిన గ్రామసభల్లో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ జాబితాలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని గ్రామసభను పక్కదారి పట్టించొద్దని సూచిస్తూ ప్రశ్నించే వారిని అక్కడి నుంచి పంపించేశారు. కోడూరులో అధికారులను నిలదీయడంతో విషయం తెలుసుకున్న జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదోళన చేస్తున్న వారితో మాట్లాడారు. తహసీల్దార్ మోహ్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితాలో అనర్హులపై నిరసన

లబ్ధిదారుల జాబితాలో అనర్హులు ఉండడంపై జనగామ మండలం సిద్దెంకి, వడ్లకొండ, గానుగుపహాడ్, ఓబుల్ కేశ్వాపూర్, మరిగడి, పెద్దపహాడ్‌లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు నిరసన తెలిపారు. ధనవంతులకు సైతం ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రావడంపై మండిపడ్డారు. వడ్లకొండలో తప్పుల తడకగా జాబితా ఉందని బీఆర్ఎస్ నాయకుడు కొలనుపాక నరేశ్ అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుడు కొర్నేపాక విష్ణు ఆగ్రహంతో నరేశ్‌పై దాడి చేశాడు. పోలీసులు రంగప్రవేశం చేసి గ్రామస్తులను శాంతిపజేశారు. మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, అధికారులు కరుణాకర్, కమలాకర్, రిషిత, భిక్షపతి, మధు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకే దిక్కులేదు.. అధికారులు గ్రామసభలు ఎందుకు పెట్టాలె

దేవరుప్పుల, జనవరి 22 : అధికారులు వస్తున్నారు.. గ్రామసభలో పేర్లు చదువుతున్నారు.. ప్రజల మాట మాత్రం వినరు.. ఇవేం గ్రామసభలు.. ప్రజాపాలన గ్రామసభల్లో ఆరుగ్యారెంటీల దరఖాస్తులకే దిక్కులేదు.. అని దేవరుప్పుల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. కోలుకొండ, సీతారాంపురం. పెదతండా, కామారెడ్డిగూడెం, సీత్యాతండా, పడమటితండా, రామరాజుపల్లి, బంజర, అప్పిరెడ్డిపల్లిలో జరిగిన గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాలో పేదలకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపి అధికారులను నిలదీశారు. భూమి లేక కూలీ పనులు చేస్తున్నా ఆత్మీయ భరోసాలో పేరు లేదని మండిపడ్డారు. రైతుభరోసాలో ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి తీరా రూ. 12 వేలు ఇస్తామనడం రైతులను మోపం చేయడం కాదా అని నిలదీశారు. బంజరలో చెరువు భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నా రైతుభరోసా ఇస్తున్నారని అధికారులు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ లచ్చునాయక్ అలాంటి వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే అప్పిరెడ్డిపల్లిలో గ్రామసభ నిర్వహించాలని అధికారులకు స్థానికులు వినతిపత్రం ఇచ్చారు.

అధికారులకు వినతిపత్రమిస్తున్న అప్పిరెడ్డిపల్లి ప్రజలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.) Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

DOCUMENTS MISSING

My name is KOTHAPALLY SRINU, S/O SAMBAIAH R/o Potharajupally, Geesukonda Mandal, Warangal Dist. I lost my House Regd. Documents Gift Deed No. 2638/2023 while travelling from Gwmc ward office kareemabad to Potharajupally on my bike so if found please let me know Cell: 8008821132.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విద్యార్థులకు వసతులపై అధికారుల పరిశీలన

గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలను పరిశీలిస్తున్న నిఖిల

జనగామ, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఐఏఎస్ అధికారిణి కే నిఖిల మంగళవారం రాత్రి బసచేసి బుధవారం వసతులు పరిశీలించారు. బాలికల వసతి గృహాల్లో మహిళా ఉన్నతస్థాయి అధికారులు నిద్ర చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో కళాశాలలో ల్యాబ్, కిచెన్ గార్డెన్, క్లాస్ రూంలు, డార్మెటరీలను పరిశీలించి భోజనం, వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఎమినిటీస్ సూట్‌కేస్, బెడ్డింగ్ మెటీరియల్స్, యూనిఫాం షూస్ స్పోర్ట్స్, డ్రెస్ ట్రాక్, సూట్ బుక్స్ కాస్మెటిక్స్ చార్జెస్, ప్లేట్స్, గ్లాస్ బౌల్, స్పూన్లు, మెస్, డైనింగ్ హాల్ నిర్వహణ, మెనూ డిస్ప్లేను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడిగుడ్లు, పండ్లు, స్నాక్స్ ఇస్తున్నారా అని నిఖిల అడిగి తెలుసుకుని వారితోపాటు భోజనం చేశారు. లైబ్రరీ, ఆర్వో ప్లాంట్, స్టోర్ రూం, వెల్నెస్ సెంటర్లు, స్మార్ట్ బోర్డ్ ,ప్రొజెక్టర్స్, ఏసీలు కంప్యూటర్ ల్యాబ్, స్టడీ చైర్లు, టేబుల్స్, ఆర్వో ప్లాంట్ తెప్పించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణిని ఆమె అభినందించారు. విద్యార్థినిల ఆరోగ్యపై మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల అడ్మిషన్లపై దృష్టి పెట్టాలని కోరారు.

గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించడమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

దేవరుప్పుల, జనవరి 22: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వడమే తమ లక్ష్యమని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మాపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు రంజిత్‌కుమార్, క్లబ్ సభ్యుడు వరదరాజేశ్వర్‌రావు, పాఠశాల హెచ్ంఎ శివాజీ, ఉపాధ్యాయులు శైలజ, మధుకర్, తిరుపతిరెడ్డి, రేఖ, ఎల్లయ్య, వసుధ, నరేశ్ పాల్గొన్నారు.

31న హైదరాబాద్‌లో భవననిర్మాణ కార్మికుల మహాసభ

బచ్చన్నపేట, జనవరి 22: తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య కోరారు. బుధవారం సంఘం మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంజయ్య మాట్లాడారు. కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా పోరాడాలని కోరారు.

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు : కడియం

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు, జనవరి 22 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, లబ్ధిదారుల జాబితాల్లో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో మధుసూదనాచారి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. చిన్నపెండ్యాలలో హైవే వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున రూ.29 లక్షలతో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడానని శ్రీహరి తెలిపారు. వెంకటేశ్వరస్వామి ఆర్చ్ నుంచి బీరప్ప ఆలయం వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. చెక్‌డ్యాములు నిర్మించి చెరువులోకి వరద నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, డీపీవో స్వరూపారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మాధవి లత, తహసీల్దార్ సరస్వతి, పంచాయతీ కార్యదర్శులు శేషుకుమార్, అజీజ్ పాషా, మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు తాళ్లపల్లి ఉమా, సంపత్ కుమార్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్ పాల్గొన్నారు.

నేడు రఘునాథపల్లిలో బీఆర్ఎస్ రైతుధర్నా

రఘునాథపల్లి, జనవరి 22: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుధర్నా నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల ఇన్‌చార్జి వై కుమార్‌గౌడ్, మండల కో–ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ